జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## ఖమ్మం

ఆదివారం | 2 | మార్చి | 2025 | పేజీలు : 4

## ట్రాక్టర్ కింద పడి 6 సంవత్సరాల బాలుడు మృతి



**తిరుమలాయపాలెం, మార్చి 1, ప్రజా జ్యోతి:**
తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నందు శనివారం ఉదయం నల్లగట్టు ఉపేందర్ కొడుకు నల్లగట్టు రోహిత్ (6) సంవత్సరాలు, ట్రాక్టర్ మీద కూర్చొని ఉండగా ఇంజన్ కు ఉన్న తాళం తిప్పడంతో సడన్ గా ట్రాక్టర్ స్టార్ట్ అయ్యి ముందుకు కదలడంతో భయంతో ట్రాక్టర్ మీద నుండి కిందకు దూకడంతో ట్రాక్టర్ వెనుక చక్రాల కింద పడి మిగతా 2 లో..




# 'డబుల్' గోల్‌మాల్

- డబుల్ బెడ్‌రూంలను కిరాయికి ఇస్తున్న కొందరు లబ్ధిదారులు
- మళ్లీ ఇందిరమ్మ పథకానికి దరఖాస్తు
- అడ్డదారులు తొక్కుతున్న ఆశావహులు
- అధికారులను బురిడీ కొట్టిస్తున్న ప్రబుద్ధులు
- క్షేత్రస్థాయిలో విచారణ జరపాలంటున్న నిరుపేదలు

**ఖమ్మం (ప్రతినిధి) , ప్రజాజ్యోతి :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో కట్టిన డబుల్ బెడ్రూంలు మరియు ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కట్టాలనుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లలో ఆశావహులు కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. ఇదివరకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వారి పేరుతో అధికారికంగా పట్టా పంపిన జరిగిన తర్వాత వారు ఆ ఇంటిలో నివసించకుండా వారు వేరే వారికి అద్దెకి ఇచ్చి లబ్ధిదారులు కూడా మరో ఇంట్లో అద్దెకు ఉంటూ తాము ఇల్లు లేని నిరుపేదలమని అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. ఇదే సమయంలో ఇంట్లో మరొకరు పేరుతో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు సమర్పిస్తున్నారు. ఇలా ప్రతి డబుల్ బెడ్ రూమ్ పొందిన వారు ఒకరిని చూసి మరొకరు ఇదే పద్ధతిని వారి గ్రామ పరిధిలో, మండల పరిధిలో మిగతా 2 లో..

## ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

*-అదనపు కలెక్టర్ లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి*
*-టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి*
*-మండలాల్లో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలి*
*-ఎల్ఆర్ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ, పరిష్కారంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్ లు*

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను మార్చి నెలాఖరు లోగా స్క్రూటినీ పూర్తి చేసి పరిష్కరించేలా చూడాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని




## మూడవ రోజు కొనసాగిన కరుణ గిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
శనివారం కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల సందర్భంగా. పూర్వపు బిషప్ మైపన్ పాల్ ప్రార్ధన నిర్వహించినారులి, కరుణగిరి నిర్మాణంలో తమ పూర్తి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి ఎంతో అభివృద్ధి పరిచి అనేక విద్యాసంస్థలు, బ్లైండ్ స్కూలు, ఇంగ్లీష్ మీడియం స్కూల్, హాస్పటల్ తదితర ఏర్పాట్లులో వారి ప్రత్యేకత ఉన్నది. ప్రజల అభివృద్ధి కావాలని, దేవుని శక్తి బలము మిగతా 2 లో..

# 'డబుల్' గోల్‌మాల్

(మొదటిపేజీ తరువాయి)

అవలంబిస్తున్నారు, ఈ విషయం క్షేత్రస్థాయిలో అధికారులు లేదా ఆయా పంచాయతీ సెక్రెటరీలు కూడా గుర్తించలేనంతగా మభ్యపెడుతున్నారంటే వారి డబుల్ ఆశలకు అంతేలేకుండా పోయింది. లబ్ధిదారులను నిరుపేదలను గుర్తించలేకపోవడానికి ఇదివరకు జరిగిన పంచాయతీ కార్యదర్శిల బదిలీ కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. వచ్చిన కొత్తవారు పాత లబ్ధిదారుల విషయం పక్కకు పెట్టి వచ్చిన దరఖాస్తులనే ఆన్లైన్ చేయడం కూడా వారికి కలిసి వచ్చింది, కాబట్టి సరైన లబ్ధిదారుల డేటా ఆధారంగా వారి సంబంధికులు దరఖాస్తు పెడితే క్షేత్రస్థాయిలో తగిన విచారణ చేసి నిజమైన నిరుపేదలకు ప్రస్తుత ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా ప్రణాళిక బద్ధంగా వెళితే నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగి తద్వారా ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని పలువురు నిరుపేదలు, ప్రజలు అధికారులును కోరుతున్నారు.

# ట్రాక్టర్ కింద పడి 6 సంవత్సరాల బాలుడు మృతి

తలకు బలమైన గాయం కావడంతో తల్లిదండ్రులు వెంటనే తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వైద్యులు పరీక్షించి బాలుడు మృతి చెందినాడు అని తెలిపారు. బాలుడి తండ్రి ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించిన తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎల్.ఆర్.ఎస్. పై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తులు స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. భూ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించరాదని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్క్రూటినీ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. భూ క్రమబద్ధీకరణలో ఎక్కడైనా అవతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్.ఆర్.ఎస్. స్క్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ప్రభుత్వం అందించే రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అనంతరం మండలాల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించి, సందేహాలను నివృత్తి చేసారు.

ఈ సమావేశంలో డిపిఓ ఆశాలత, డిఎల్పిఓ రాంబాబు, ఖమ్మం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, తహసీల్దార్ లు, ఎంపిడిఓ, నీటి పారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మూడవ రోజు కొనసాగిన కరుణ గిరి

# పుణ్యక్షేత్ర మహోత్సవాలు



(మొదటిపేజీ తరువాయి)

పొందుకోవాలి. అని ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత బిషప్ శ్రీ సగిలి ప్రకాశ్, ఫాదర్ లు,డైరెక్టర్ మత్యూ, వికార్ జనరల్ శౌరీ , జార్జిస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.ప్రార్థన అనంతరము లిమైపన్ పాల్ ని, డైరెక్టర్ మాథ్యూ రాజు, లైటి సంగ పెద్దలు ,యం. ప్రసాద్,కె . ప్రసాద్, నాగరాజు, సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3 న జరిగే మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయండి.

**రాబోయేది ఉద్యమ కాలం స్థానిక సమస్యలపై పోరాటాలకు కార్యకర్తలు, ప్రజలు సన్నద్ధం కావాలి. డివిజన్ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం, భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని బండి రమేష్ పిలుపునిచ్చారు.**

కూసుమంచి మార్చి 1 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలం యడవల్లి పద్మారెడ్డి భవనంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సమావేశం రచ్చా నరసింహారావు అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి పంటకు మద్దతు ధర లభించక రైతులు ఆవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వారి వ్యధను అర్థం చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధరగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ డిమాండ్ సాధనకై ఈ నెల మూడో తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగు మహాధర్నా కార్యక్రమాన్ని రైతులంతా కదిలి వచ్చిజయప్రదం చేయాలని కోరారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను అర్హులైన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పార్టీలకతీతంగా సక్రమంగా అమలు అమలు చేయాలని, లేనియెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని



హెచ్చరించారు, అలాగే డివిజన్లో ఉన్న కార్యకర్తలు ప్రజలు స్థానిక సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎర్ర శీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని తుంగలో తొక్కి వేసే చర్యలు చేపడుతుందని దానికి వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు, పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలని, కూలీలకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రాబోయే కాలంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేసి పోరాడుతామన్నారు. అందుకు ఫాలో డివిజన్లోని కార్యకర్తలు, ప్రజా సంఘాలు, ప్రజలందరూ సన్నద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ పట్ల హర్షం.

**బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.**

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య**



కూసుమంచి మార్చి 01 ప్రజా జ్యోతి

తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య స్పష్టం చేశారు. నాడు, నేడు బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బీసీ కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బీసీలకు 42శాతం అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుంటే అలాంటి కాంగ్రెస్ పార్టీ పై తీన్మార్ మల్లన్న అసత్యంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. డిమాండ్ చేయడంలో, పోరాటం చేయడంలో ఒక పద్ధతి ఉంటుందని, ఇష్టానుసారంగా ఇతర కులస్తులపై, మంత్రులపై దురుసు పదజాలంతో మాట్లాడటం సరైంది కాదన్నారు. గాంధేయ పద్ధతిలో 14ఏళ్ళ పాటు పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్న చరిత్ర మనకు ఉందని, అదే తరహాలో రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తే బాగుండేదని, కానీ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యి ఉండి, కాంగ్రెస్ నేతలపై, సీఎం, మంత్రులపై అసత్య పదజాలంతో మాట్లాడటం చాలా తప్పు అని అన్నారు. తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇచ్చి కొంత సమయం ఇచ్చిందని, దానికి సమాధానం చెప్పి ఉంటే బాగుండేదన్నారు. తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఆయన సస్పెన్షన్ ను, పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, గౌరవిస్తున్నమన్నారు. పార్టీ నీ అప్రతిష్టపాలు చేసే వారు ఎంతటి వారినైనా సంహించేది లేదన్నారు.

# పాలేరు'కు మహర్దశ


**రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు**

**మంత్రి పొంగులేటి చొరవతో జీవో ఆర్ టీ నెం. 68 విడుదల చేసిన ప్రభుత్వం**

**హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు**

కూసుమంచి మార్చి 01 ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాలకు నూతన భవనం. కూసుమంచిలో కొత్త జూనియర్ కళాశాల. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో నర్సింగ్ కళాశాల. పొన్నెకల్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల. నియోజకవర్గంలోని ఆయా ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు. ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు. ఇలా చెప్పుకుంటూ పోతే గడిచిన 15 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. పాలేరు నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తాజాగా కూసుమంచి కేంద్రంగా 100పడకల



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Health, Medical and Family Welfare Department - Establishment of (100) bedded Area Hospital at Kusumanchi Mandal, Khammam District - Administrative Sanction - Orders- Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT

G.O.Rt.No.68 Dated:24.02.2025.

Read:-

From the Commissioner, T.V.V.P., Lr. Rc.No.3709/PLG-III/2022 Dated: 15.07.2024.

***

ORDER:

1. In the reference read above, Commissioner, Telangana Vaidya Vidhana Parishad, has Hyderabad proposed to establish a (100) bedded Area Hospital at Kusumanchi Mandal, Khammam District with one-time non recurring expenditure of Rs.45.50 crore towards civil works and equipment.

2. After careful examination of the matter, Government hereby accords administrative sanction for Rs.45.50 crore to establish a (100) bedded Area Hospital at Kusumanchi Mandal, Khammam district towards non-recurring expenditure (civil works and equipment). The expenditure shall be met from Head of Account "2210-01-110-25-36-310-312" Assistance to TVVP" for upgradation of hospital.

3. The Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad shall take action in the matter accordingly.

4. This order is issued with the concurrence of Finance (EBS.V) Department vide their U.O.No.2652911/136/A2/EBS.V/2024,dt:09.08.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad
The Managing Director, Telangana State Medical Services & Infrastructure Development Corporation, Hyderabad.
Copy to:
P.S. to Joint Secretary to C.M.
The District Collector, Khammam district.
The Accountant General, Telangana, Hyderabad.
The District Treasury Officer, Khammam district.
The Finance (EBS.V) Department.
PA to Min (HM&FW)
Ps to Secy (HM&FW)
Sf/sc

//FORWARDED::BY ORDER//

M. Bikshapati
SECTION OFFICER

ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 100పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 24వ తేదీన రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం.68 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన మంత్రి పొంగులేటికి పాలేరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా
యూ.డి.ఐ.డి. కార్డు దరఖాస్తులి
సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ. లు యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలి
మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి.... నూతనంగా యూ.డి. ఐ.డి. కార్డులు జారీ
యూ.డి.ఐ.డి. కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగ పడతాయి
యూనిక్ డిజేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి. నెంబర్ జనరేట్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏడిఎం, సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి. దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. సదరం సర్టిఫికెట్ నుంచి యూ.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యూ.డి.ఐ.డి. కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ. డిజెబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు ఏర్పాటు సందర్భంగా దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి.

## జిల్లా కార్యదర్శి ముదాం. శ్రీనివాసరావు

**కుసుమంచి మార్చి 01 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండల కేంద్రంలో యోగానందం ఫంక్షన్ హాల్ నందు సిఐటియు కూసుమంచి మండల ఐదవ మహాసభను శనివారం నాడు మండల కేంద్రంలోని యోగానంద ఫంక్షన్ హాల్ నందు జరపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మూదాం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ
అనేక పోరాటాల ఫలితంగా సాధించుకొన్న కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తూ, దుర్భర జీవితాలు అనుభవవించే విధంగా వ్యవహారిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 26 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడులులుగా మార్చివేసి అమలు చేస్తుందని విమర్శించారు.దీంతో కార్మికులు మరింత దుర్భర జీవితం అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు.వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు ఈ నాలుగు కోడులను తిప్పి కొట్టాలని సూచించారు. అవసరమైతే దేశవ్యాప్తంగా సమ్మెకు కూడా సిద్ధం కావాలని కోరారు.2025 బడ్జెట్ కార్మికులకు నష్టదాయకంగాను, కార్పొరేట్ శక్తులకు లాభదాయకంగా పరిస్థితిగనించాయని పేర్కొన్నారు.వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ప్రతీ కార్మికునికి 5 వేల రూ.పెన్షన్ కేటాయించి, మోటార్ సైకిల్ సౌకర్యం కల్పించాలని కోరారు.కార్మికులకు అడ్డా సౌకర్యం కల్పించి, మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు.మంచినీటి వసతి కల్పించాలని కోరారు.అనంతరం



మండల నూతన కమిటీ ని వేయడం జరిగింది.అధ్యక్ష కార్యదర్శులుగా పడిశాల శేషయ్య,భూక్యా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా శానం కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోశం నాగార్జున,తో సహా మొత్తం 27 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తొలుత మహాసభల సందర్భంగా జిల్లా అధ్యక్షులు దోనాల లక్ష్మయ్య ఎర్రజెండాను ఆవిష్కరించగా పడిశాల శేషయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలోజిల్లా నాయకులు మేడికొండ నాగేశ్వర్ రావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు,యడవెల్లి రమణారెడ్డి,అంతోటి పుల్లయ్య, పదిర శ్రీను,హుస్సేన్, శానం కృష్ణ, ఉపేంద్ర చారి, రాము, రవి, ఉపేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులు మీరే

## వార్షికోత్సవ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ భాగం

## చైర్మన్ దంపతులను సన్మానించిన యాజమాన్యం



**కల్లూరు మార్చి 01(ప్రజా జ్యోతి):**

భావి భారత పౌరులు మీరే, దేశానికి సంపద మీరే అని పట్టుదల,క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని,దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని పట్టణంలో విజ్ఞాన్ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో జరిగిన 31 వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.విజ్ఞాన్ విద్యానికేతన్ యాజమాన్యం ఆధ్వర్యంలో 31వ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలంటే విద్య ఒక్కటే ప్రధానమని,ప్రతి ఒక్కరూ విద్యలో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని,చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని,చెడు అలవాట్లకు బానిస కాకుండా విద్యలో రాణించాలని ముఖ్యంగా సెల్ ఫోన్ మోజులో పడి చదువును నిర్లక్ష్యం చేయొద్దని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల అలవాట్లు గుర్తించి చదువు పై మక్కువ పెరిగేలా చూడాలని ఈ సందర్భంగా అన్నారు.వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చిన ఏం సి చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర్ చౌదరి దంపతులను పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్,ఉపాధ్యాయులు సన్మానించారు.అనంతరం పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో విద్యార్థులు అలరించారు.శుక్రవారం జరిగిన సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,మాజీ హెచ్ఎం కావేటి కృష్ణయ్య,వేల్పుల కృష్ణయ్య,ఉపాధ్యాయులు పుల్లారావు,నాజీ,శివకృష్ణ,చిన్న పుల్లారావు,అనిత,నాగమణి, ఆజాద్,జ్యోతి,నాగపద్మ, విజయరాణి,భానుప్రియ, విజయలక్ష్మి,ఉమా స్వాతి,సుజాత విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవ ఉత్సవాల కార్యక్రమానికి కూరగాయలు పంపిణీ చేసిన ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

క్రైస్తవ సోదరీ సోదరీమణుల దైవానుగ్రహం కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవ ఉత్సవాలలో భాగంగా రోజువారి అవసరమైన మా అన్నదాన కార్యక్రమానికిలి కూరగాయలను ఎక్స్ కార్పోరేటర్ తోట రామారావు పంపిణీ చేయడం జరిగింది.ఈ ఉత్సవాలలో ఆహ్వానితులుగా పాల్గొని ఈలి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేసుకునే ఈ కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్రలి మహోత్సవంలో ఆ ప్రభువు ఆశీస్సులతో నాకు పాల్గొనే అవకాశం రావడం చాలాలి ఆనందంగా ఉందని. ఎవరు ఏ మతస్తులైనా అందరంలి అన్నదమ్ములవలే కలిసి ఉండాలని, అందరి దైవ కార్యక్రమాలలో కులాలకతీతంగా పాల్గొనాలని తెలియజేస్తూలి. ఈ మహోన్నత పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మత పెద్దలకు ఈ కార్యక్రమంలోలి పాల్గొన్న వేలాది క్రైస్తవ సోదర సోదరీమణులకు శు భాకాంక్షలులి తెలియజేయడం జరిగింది. పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో నా కుమారుడిని డాక్టర్ చేసి టీఆర్ఆర్ వైద్యశాల స్థాపించి పేదలకు ఉచితంగా వైద్యం చేయిస్తున్నాను. ఇలా పేద ప్రజలకు సేవా సహాయం చేయడం నాకు ఎంతో ఆనందం తృప్తి కలుగుతుందని అన్నారు.ఎల్లవేళలా పేదోడికి,ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ఆయన అన్నారు.

